పండ్ల మొక్కల పెంపకానికి ప్రాధాన్యమివ్వాలి

● జడ్పీ సీఈఓ అప్పారావు

సంపద వనాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ అప్పారావు

చివ్వెంల, జూలై 2 : సంపద వనాల్లో పండ్ల మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జడ్పీ సీఈఓ అప్పారావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని సంపద వనాలను ఆయన తనిఖీ చేశారు. వనాల్లో నాటిన మొక్కలను సంరక్షించాలని, చనిపోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలని సూచించారు. మొక్కల సంరక్షణ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీఓ సంతోశ్ కుమార్, ఏపీఓ నాగయ్య, పంచాయతీ కార్యదర్శి రజిని, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డు అసిస్టెంట్లు ఉన్నారు.

రైతులను నట్టేట ముంచిన మోదీ సర్కార్ : సీపీఎం

ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్, జూలై 2: ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చెల్లించకుండా కేంద్ర ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతున్నదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకట రెడ్డి అన్నారు. మంగళవారం మద్దతు ధర చట్టం తేవాలని కోరుతూ హుజూర్‌నగర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వానకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దుగ్గి బ్రహ్మం, పాశం వీరబాబు, మురళి, వెంకట్‌రెడ్డి, హుస్సేన్, మోహన్, వీరస్వామి పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

● మునుగోడు మండల సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు: మండల సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు,జూలై 2 : మునుగోడు మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో ప్రతి గ్రామంలో బెల్టుషాపులను ఎత్తివేయాలని అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్‌శాఖ అధికారులను కోరారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని, పదవీకాలం ముగుస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ,ఎంపీటీసీలను అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ స్వరూపా రాణి, వైస్ ఎంపీపీ అనంత వీణా, ఎంపీడీఓ కె.పూజ, ఎంపీఓ స్వరూపారాణి పాల్గొన్నారు.

హైవేపై అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలి : సీపీఎం

భువనగిరి అర్బన్, జూలై 2 : పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ సమీపంలో హైదరాబాద్ – వరంగల్ జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. సీపీఎం పోరుబాటలో భాగంగా మంగళవారం జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఐటీఐ దగ్గర రోడ్డు దాటే సందర్భంలో వంద మందికి పైగా ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. అనేక మంది క్షతగాత్రులుగా మారారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకొని ఐటీఐ దగ్గర అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. లేకుంటే ప్రజలను సమీకరించి పోరాటం చేపడుతామని హెచ్చరించినారు.

కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, నాయకులు సిలివేరు ఎల్లయ్య, వడ్డెబోయిన వెంకటేశ్, గుండెబోయిన దానయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీబీనగర్ చెరువుకు మరమ్మతులు చేపట్టాలి : బీజేపీ

బీబీనగర్, జూలై 2 : మండల కేంద్రంలోని పెద్ద చెరువు అలుగు కింది భాగంలో బుంగ పడి నీరు వృథాగా పోతున్నదని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పిట్టల అశోక్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా పరిపాలన అధికారి జగన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుకు మరమ్మతులు చేపట్టకపోతే అలుగు కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నదన్నారు. ఎన్నికల్లో ప్రయోజనం పొందాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రొసీడింగ్స్ లేకుండానే బీబీనగర్ చెరువును మినీ ట్యాంకుబండ్‌గా చేస్తామని పనులు మొదలు పెట్టిందని తెలిపారు. కలెక్టర్ స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వంగరి పరంకుశం, ముత్తోజు అశోక్‌చారి పాల్గొన్నారు.

మహిళా సీఈఓకు అవమానం

మోత్కూరు, జూలై 2 : రైతు భరోసా సమావేశంలో రైతు సహకార సంఘం సీఈఓ కొణతం వరలక్ష్మిని సంఘం చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు అవమానించారు. రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలను సేకరించేందుకు మంగళవారం ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సామేల్, డీసీఓ నాగమణి, ఇతర ప్రజాప్రతినిధులుల వేదికపై కూర్చున్నారు. సమావేశంలో రైతుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్న క్రమంలో ఎమ్మెల్యే సామేల్ సూచన మేరకు సంఘం చైర్మన్ వెంకటేశ్వర్లు సీఈఓ వరలక్ష్మి వేదిక కింద కూర్చొని రైతుల అభిప్రాయాలను నోట్ చేసుకోవాలని చెప్పారు. సంఘం ఉద్యోగి నరహరి రైతులు మాట్లాడుతున్న అభిప్రాయాలను మినిట్స్ పుస్తకంలో రాస్తున్నారు. అయినప్పటికీ సీఈఓను వేదిక కింద కూర్చొని అభిప్రాయాలు రాయాలని సూచించారు. దాంతో అక్కడున్న రైతులు విస్మయం వక్తం చేశారు. తన 30 ఏండ్ల సర్వీస్‌లో ఇలాంటి అవమానం పొందలేదని సీఈఓ వరలక్ష్మి వాపోయింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలందించాలి

● జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

ఐసీడీఎస్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట, జూలై 2 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, చిన్నారులకు మరింత మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మహిళా శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మహిళా శిశు సంక్షేమ, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ జిల్లా అధికారులు, సీడీపీఓలు, సఖీ సెంటర్ సిబ్బంది, ఐసీడీఎస్, బీఆర్‌బీ కోఆర్డినేటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని మహిళలకు సఖీ సెంటర్, మహిళా సాధికారిత కేంద్రం, బాలరక్ష, దివ్యాంగుల, వయోవృద్ధుల విభాగం నుంచి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సాధికారత, సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అధికారులు పూర్తి బాధ్యతతో పని చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వి.వెంకటరమణ, సీడీపీఓలు పారిజాత, కిరణ్మయి, శ్రీవాణి, రూప, హేమాదేవి, శ్రీజ, డీసీపీఓ రవి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ వినోద్‌కుమార్, సఖీ అడ్మిన్ హేమలత, సంకల్ప్ జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, అధికారులు పాల్గొన్నారు.

నేడు పీఏసీఎస్ ప్రత్యేక సమావేశం

మఠంపల్లి, జూలై 2 : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ బాబూ నాయక్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా రైతు భరోసా పథకం అమలుపై రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశానికి సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

పంచాయతీరాజ్ డీఈగా బాబూరావు బాధ్యతలు


డీఈ బాబూరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

నాగారం, జూలై 2 : పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఎల్.బాబూరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు నాగారం సబ్ డివిజన్‌కు డిప్యూటేషన్‌పై వచ్చిన గుర్రం కొండయ్య నారాయణఖేడ్‌కు వెళ్లగా ఆయన స్థానంలో ఆత్మకూర్.ఎస్ పీఆర్ ఏఈగా పని చేసిన బాబూరావును ఉద్యోగోన్నతిపై బదిలీ చేశారు. బాబూరావును సబ్ డివిజన్‌కు చెందిన ఏఈలు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అర్వపల్లి, తిరుమలగిరి ఏఈలు రవికుమార్, అశోక్‌కుమార్, సీనియర్‌అసిస్టెంట్ శ్రీనివాస్, రవీందర్, నాగార్జున పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా డాక్టర్ నయీమ్


అధికారి నుంచి నియామక పత్రం అందుకుంటున్న నయీమ్

బొడ్రాయిబజార్, జూలై 2 : దివ్యాంగుల హక్కుల చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ షేక్ నయీమ్‌ను నియమించారు. దివ్యాంగుల హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కమిటీలను ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, కమిటీ సభ్యుడిగా షేక్ నయీమ్‌ను నియమించారు. ఈ సందర్భంగా నయీమ్‌ను పలువురు అభినందించారు.

పనికి తగిన వేతనం అందించాలి : సీఐటీయూ

గరిడేపల్లి, జూలై 2 : ఆశా కార్యకర్తలకు పనికి తగిన వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకుడు షేక్ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆశా కార్యకర్తలతో పనులు చేయించుకుంటూ వేతనాలు మాత్రం అరకొరగా చెల్లిస్తున్నదన్నారు. నిత్యావసాల ధరలు పెరిగి ఆశాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు.

కొరటికల్ పాల సంఘం చైర్మన్‌గా మల్లయ్య

ఆత్మకూరు(ఎం), జూలై 2 : మండలంలోని కొరటికల్ పాల సంఘం చైర్మన్‌గా బీఆర్ఎస్ బలపర్చిన చుంచు మల్లయ్యను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా ఎల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, ముత్యాలు, మల్లయ్య, సుధాలక్ష్మి, శంకరయ్య, భావనారుషి, యాదయ్య ఎన్నికయ్యారు.

పత్తి, మిర్చి పంటకూ బోనస్ ప్రకటించాలి

● అభిప్రాయ సేకరణలో రైతుల డిమాండ్

సమావేశంలో రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న ఏఓ

చింతలపాలెం, జూలై 2 : పదెకరాల వరకు రైతుభరోసా పథకాన్ని వర్తింపజేయాలని, వరితో పాటు పత్తి, మిర్చి పంటలకూ బోనస్ ప్రకటించాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభు త్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ కోసం మంగళవారం మండలంలోని దొండపాడు గ్రామ పీఏసీఎస్‌లో చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతులు అత్యధికంగా మిర్చి, పత్తి పండిస్తున్నారని, వాటికి కూడా మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించాలని కోరారు. రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఇన్‌చార్జి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సమావేశంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొండారెడ్డి, డైరెక్టర్లు నారాయణమ్మ, కొండారెడ్డి, మల్లయ్య, కృష్ణమ్మ, హట్య, ఏఈఓ రియాజ్, కార్యదర్శి రమేశ్ పాల్గొన్నారు.

ప్రకృతి వనాల్లోని మొక్కలను సంరక్షించాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ

పట్టణ ప్రకృతి వనంలో మొక్కలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శాంగటి అనసూయ

తిరుమలగిరి, జూలై 2 : మున్సిపాలిటీలోని పట్టణ ప్రకృతి వనంలో మొక్కలు ఎండి పోకుండా ప్రతి రోజూ నీరందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంగటి అనసూయ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె ప్రకృతి వనాన్ని సందర్శించి సిబ్బందికి సూచనలిచ్చారు. అనంతరం 8వ వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వార్డులో సీసీరోడ్డుతో పాటు మురుగు కాల్వల నిర్మాణం చేపట్టాలని, మంచినీటి పైపులైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డిని ఆదేశించారు. ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

వైభవంగా ఏకాదశి మహాయజ్ఞం

కట్టంగూర్: మహా యజ్ఞంలో పాల్గొన్న మహిళలు

కట్టంగూర్, జూలై 2 : మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినోత్సవాన్ని పురష్కరించుకొని మంగళవారం మహా యజ్ఞం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ స్వామి, మూలవిరాట్‌కు, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉత్సవ విగ్రహాలు, శ్రీకనకదుర్గమ్మ అమ్మవారు, శివలింగంతో పాటు హనుమాన్ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఆలయంలో రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రుద్రబట్ల జితేంద్ర శర్మ, రెడ్డిపల్లి సైదులు, బండారు అరుణ్, శ్రీరామ సతీశ్, ఉమాభారతి, కొత్త శోభ, మణేమ్మ, సంధ్య, నామ్మ, పద్మ, ఆండాలు, రూప, రాజ్యం, ఎల్లమ్మ, ఓరుగంటి రమేశ్ పాల్గొన్నారు.

వైద్య వృత్తి పవిత్రమైంది : ఐఎంఏ

డాక్టర్లను సన్మానిస్తున్న ఐఎంఏ ప్రతినిధులు

నీలగిరి, జూలై 2: సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైందని ప్రజలకు సేవచేసే గొప్ప అవకాశామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ అధ్యక్షురాలు డాక్టర్ జి.అనితారాణి అన్నారు. నేషనల్ డాక్టర్స్‌డే ను పురస్కరించుకుని నల్లగొండలోని ఎంఎన్ ఆర్ గార్డెన్స్‌లో సోమవారం రాత్రిని నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. డాక్టర్లు అంరూ కూడా ఒక మంచి మార్గంలో పయనించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేల్లా పనిచేయాలని కోరారు. అనంతరం డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు, డాక్టర్ గోపాల్‌రెడ్డి, డాక్టర్ వసంతకుమారి, డాక్టర్ పీవీఎన్ మూర్తిను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేశ్, డాక్టర్ సింధూర 400మంది వైద్యులు పాల్గొన్నారు.

పాల సంఘం అధ్యక్షుల ఎన్నిక

చిట్యాల, జూలై 2 : తాళ్లవెల్లంల, చిన్న కాపర్తి పాల సంఘం అధ్యక్షులుగా బత్తుల వెంకన్న, దాసరి సైదులు ఎన్నికయ్యారు. ఎన్నికైన చైర్మన్లు, డైరెక్టర్లను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని మంగళవారం తన నివాసంలో అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల వెల్లంల మాజీ సర్పంచ్ జనగాం రవీందర్, పానుగుళ్ల బుచ్చిరాములు, గునగంటి లక్ష్మయ్య, బైరు వెంకన్న, జోగు లింగస్వామి, చిన్నకాపర్తికి చెందిన అవుల సుందర్, మెట్టు వెంకటేశం, వలిగొండ సోమయ్య, వలిగొండ సత్యనారాయణ, నాగశంకర్ పాల్గొన్నారు.

ఎండబ్ల్యూసీ ఇంటీరియల్ వెబ్స్ షోరూమ్ ప్రారంభం

షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఖాజా మొయినొద్దిన్

నల్లగొండ రూరల్,జూలై 2 : నల్లగొండ పట్టణంలో కొత్త ఏర్పాటు చేసిన ఎండబ్ల్యూసీ ఇంటిరియల్ వెబ్స్ షోరూమ్‌ను హైదరాబాద్ సమాచార పౌర సంబంధాల శాఖ సూపరింటెండెంట్ ఎండీ.ఖాజా మొయినొద్దిన్ మంగళవారం ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో ఇంటీరియల్ వస్తువులకు మంచి ఆదరణ ఉందన్నారు. ఎండబ్ల్యూసీ ఇం టీరియల్ వెబ్స్ వారు నల్లగొండలో బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు ఎండీ ఖాజా ఫయాజుద్దిన్ , ఖాజా ఫసియోద్దీన్ పాల్గొన్నారు.


ఎంపీపీపద్మాసైదేశ్వర్‌రావును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

● ఎంపీపీ కొట్టె పద్మ

మేళ్లచెర్వు, జూలై 2 : ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం ఎంపీడీఓగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఇసాక్‌హుస్సేన్‌తో పాటు ఎంపీపీ, వైస్‌ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శాగంరెడ్డి పద్మాగోవిందరెడ్డి, వైస్ ఎంపీపీ గాయం గోపీరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఖాజా అజ్గర్‌అలీ, ఎస్ఐ పరమేశ్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

● తాసీల్దార్ సుధ

వెలిశాల గ్రామంలో మొక్క నాటుతున్న తాసీల్దార్ సుధ

తిరుమలగిరి, జూలై 2 :పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని తాసీల్దార్ సుధ పిలుపునిచ్చారు. మండలంలోని వెలిశాల గ్రామంలో మంగళవారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలు నాటారు. వన మహోత్సవంలో అందరూ పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లాజర్, ఎంపీఓ మారయ్య, ఏపీఓ లక్ష్మి, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసేవ చేయడమే లక్ష్యం : జడ్పీటీసీ


జడ్పీటీసీ సైదిరెడ్డి సన్మానిస్తున్న మాజీ సర్పంచులు

హుజూర్‌నగర్, జూలై 2 : పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మంగళవారం తన పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు జడ్పీటీసీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు అన్నెం శిరిషాకొండారెడ్డి, గుజ్జుల సుజాతా అంజిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు

నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి :ఎస్ఐ

అవగహన కల్పిస్తున్న ఎస్ఐ సైదులు

నూతనకల్, జూలై 2 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు ఇండియన్ పీనల్‌కోడ్ చట్టాలపై పోలీస్ సిబ్బంది అవగహన కలిగి ఉండాలని ఎస్ఐ సైదులు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన అవహన కార్యక్రమంలో మాట్లాడారు. చట్టాల్లో పొందు పర్చిన ప్రధాన అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలి

● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, జూలై 2: ప్రజా సమస్యలపై బలమైన ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక ఎస్‌వీ గార్డెన్‌లో మంగళవారం నియోజకవర్గ పార్టీ సభ్యుల రాజకీయ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా ప్రజల బతుకులు మారడం లేదని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సమస్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ ప్రజల సంపదను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఏపీ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు, నాయకులు డబ్బికార్ మల్లేశ్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, పరశురాములు, వినోద్‌నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రొండి శ్రీను, వరలక్ష్మి, చౌగాని సీతారాములు, గాదె పద్మ, గోవర్ధని, పగిడోజు రామ్మూర్తి, జటంగి సైదులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ ర్యాంకర్‌కు చేయూత

కుంచం శివను సన్మానించి ఆర్థిక సాయం అందిస్తున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ, జూలై 2: మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన కుంచం శివ జేఈఈ అడ్వాన్స్‌లో ఆల్ ఇండియా 211వ ర్యాంక్‌తోపాటు ఓబీసీ కేటగిరిలో 24వ ర్యాంక్‌తో బాంబే ఐఐటీలో సీటు సాధించారు. దాంతో సీహెచ్ఆర్ ఫౌండేషన్ తరుపున, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి శివను శాలువాతో సన్మానించి రూ.20వేలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థి శివకు బాంబే ఐఐటీలో సీటు సాధించడం గ్రామానికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో తడకమళ్ల పీఏసీ